31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శుక్రవారం, అక్టోబర్ 16, 2026 పేజీలు : 8

## జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి

- రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీని ఖండించిన మొహమ్మద్ ఇమ్రాన్
- ఎస్ఐ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** వివిధ వర్గాలకు, సంస్థలను రక్షించడానికి ఉన్నటువంటి రక్షణ చట్టాలను జర్నలిస్టులకు సైతం వర్తింపజేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్నలిస్ట్ నాయకులు కోరుతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ ఇద్దరు రిపోర్టర్లు శేఖర్, సంపత్ లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రావులు గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.పోలీసుల అధికార దుర్వినియోగం,లంచాల వసూళ్లపై వార్తలు రాసినందుకే కక్ష సాధింపు చర్యలకు -మిగతా 2లో

## గోదావరి పుష్కరాల పనులను

# నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

- నవంబర్ 1 నుంచి మే 31 వరకు అన్ని పనులు పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి
- పెండింగ్ భూసేకరణ నోటిఫికేషన్లను సోమవారం నుంచి జారీ చేయాలి
- నెలవారీ లక్ష్యాలతో అవసరం అయితే రాత్రింబవళ్లు పనులు చేపట్టాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15:** 2027లో నిర్వహించనున్న గోదావరి మహా పుష్కరాలకు సంబం ధించి చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మం త్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారు లను ఆదేశించారు. గురువారం జగి త్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ప్రసునాం బలతో కలిసి సంబంధిత శాఖల అధికా రులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లా డుతూ పుష్కరాల పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులను సకాలంలో పూర్తి చేయకపోతే జిల్లాకు చెడ్డపేరు వస్తుందని అన్నారు. ప్రతి పనికి స్పష్టమైన షెడ్యూల్ రూపొందించుకొని, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు చేపట్టే ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ, అవసరమైన చోట జనరేటర్లు ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు పనులు చేపట్టాలని సూచించారు.నవంబర్ 1వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే 30వ తేదీ వరకు అన్ని శాఖలు తమ పరిధిలోని పనులను పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి ప్రకారం పనుల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, హెడ్ ఆఫీస్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్లను సోమవారం నుంచి జారీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించి 10-ఏ మినహాయింపు ప్రతిపాదనలు పంపించామని, అనుమతులు మూడు రోజుల్లో అందితే వెంటనే భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేయాలని సూచించారు. ముందుగా భూమిని సేకరించి, పరిహారం చెల్లింపులు పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధర్మపురిలో మహాలక్ష్మి ఘాట్, రోడ్డు విస్తరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. భూసేకరణకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధర్మపురి ఘాట్‌ను 270 -మిగతా 2లో

## 'టోల్' తీస్తున్నారు!

- కరీంనగర్ వరంగల్ హైవేపై ప్రారంభమైన టోల్ టాక్స్

| వాహనాల రకం | ● | ● | ● | ● |
|---|---|---|---|---|
| కార్లు, జీపులు, వ్యాన్లు, తేలికపాటి మోటారు వాహనాలు | 160 | 235 | 5,250 | 80 |
| తేలికపాటి కమర్షియల్, గూడ్స్ వాహనాలు, మినీ బస్సులు | 255 | 380 | 8,485 | 125 |
| బస్సు, ట్రక్కులు | 535 | 800 | 17,775 | 265 |
| 3 యాక్సిల్ వాహనాలు | 580 | 875 | 19,390 | 290 |
| 4 నుంచి 6 యాక్సిల్ వాహనాలు | 835 | 1,255 | 27,870 | 420 |
| 7 కన్నా ఎక్కువ యాక్సిల్, ఓవర్ సైజ్ వాహనాలు | 1,020 | 1,525 | 33,930 | 510 |

● ఒక్క రోజు ప్రయాణానికి
● 24 గంటల వ్యవధిలో తిరుగు ప్రయాణానికి
● నెలవారీ పాస్(50 ప్రయాణాలు)
● టోల్‌ప్లాజా ఉన్న జిల్లాలో రిజిస్టరయిన వాహనాలకు




**చురకలు ప్రతినిధి హుజురాబాద్:** కరీంనగర్ వరంగల్ నేషనల్ హైవే పై టోల్ టాక్స్ ప్రారంభమైంది. శంకరపట్నం మండలం కొత్త గట్టు వద్ద టోల్ గేట్ ను ఏర్పాటు చేశారు. గురువారం నుండి టోల్ టాక్స్ వాహనాలపై వసూలు చేస్తున్నారు. రూ. 1500 కోట్ల వ్యయంతో 68 కిలోమీటర్ల రహదారి నిర్మాణమైంది. హసన్పర్తి ఎల్కతుర్తి హుజురాబాద్ శంకరపట్నం దుద్దెనపల్లి మానకొండూర్ తదితర మండల కేంద్రాలు పట్టణాలు మినహాయిస్తూ రోడ్డు నిర్మాణం చేశారు. ఈ గ్రామాలు మండల కేంద్రాల నుండి కాకుండా కొత్త రహదారిని నిర్మించారు. దీంతో ప్రయాణికులు వాహనాలు అనుకున్న సమయానికి అంటే ముందుగా గమ్యానికి చేరుతున్నాయి. రహదారికి కొన్నిచోట్ల మాత్రమే ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్ఇచ్చారు. కేవలం అక్కడి నుండి -మిగతా 2లో

### అక్టోబర్ 21 నుంచి

## పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా స్మృతి పరేడ్ నిర్వహించి అమరవీరుల త్యాగానికి నివాళులర్పిస్తామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 వరకు (జాతీయ ఐక్యత దినోత్సవం వరకు) వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఆన్ లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసుల ఆయుధాలు, విధులు, అత్యవసర పరిస్థితుల్లో చేయాల్సిన అంశాలపై అవగాహన. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ లో మండలాల వారీగా విద్యార్థులను ఆహ్వానించి పోలీస్ స్టేషన్ నిర్వహణపై అవగాహన కల్పిస్తారన్నారు. వ్యాసరచన పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఆన్ లైన్ లో నిర్వహిస్తామని, అక్టోబర్ 28 వరకు సమర్పించవచ్చని, 12వ తరగతి వరకు విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో పౌరులు, పోలీసుల పాత్ర మాదకద్రవ్యాల ముప్పు - నివారణలో పోలీసుల పాత్ర అనే అంశాలపై, డిగ్రీ ఆపై విద్యార్థులకు, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర, తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా -మిగతా 2లో

## జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి

**మొదటి పేజీ తరువాయి...**పాల్పడటం దారుణమని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా ఉన్న విలేకరుల పట్ల సదరు ఎస్ఐ వ్యవహరించిన తీరు క్షమించరానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం ఎస్ఐని ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేయడం పరిష్కారం కాదని,పోలీసు ఉన్నతాధి కారులు ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి, బాధ్యుడైన ఎస్ఐ తో పాటు ఇతర అధికారుల పాత్రపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు.

## అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

**మొదటి పేజీ తరువాయి...**మార్పదంలో నా పాత్ర అనే అంశాలపై ప్రతిభ కనబరిచిన ముగ్గురిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారన్నారు. షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీల్లో భాగంగా పోలీసు సేవలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్ తదితర అంశాలపై 3 నిమిషాలకు మించకుండా వీడియోలు, ఫోటోలను అక్టోబర్ 23 లోపు సంబంధిత పోలీస్ స్టేషన్ లో అందజేయాలన్నారు.రక్తదాన శిబిరం, సైకిల్ ర్యాలీ, అమరవీరుల కుటుంబాలను కలిసి నివాళులు, పబ్లిక్ ప్రదేశాల్లో పోలీస్ కళా బృందంతో కార్యక్రమాలు, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్యానర్ల ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలిపారు.

## "టోల్" తీస్తున్నారు!

**మొదటి పేజీ తరువాయి...**మాత్రమే రహదారి దిగే, ఎక్కే అవకాశం ఉంది. ఎక్కడపడితే అక్కడ దిగే అవకాశం లేదు. రోడ్డును అత్యంత ఎత్తుగా నిర్మించారు. కేవలం 40 నిమిషాల్లోనే వేగంగా వెళ్లే కార్లు హనుమకొండ నుండి కరీంనగర్ కు చేరుకుంటున్నాయి. కేవలం 15 నిమిషాల్లోనే హనుమకొండ అవుటర్ రింగ్ రోడ్డు నుండి హుజురాబాద్ కు చేరుకుంటున్నారు. ప్రతినిత్యం వేలాది వాహనాలు ఈ మార్గం ద్వారా వెళ్తాయి. నాగపూర్ నుండి విజయవాడ మధ్య తిరిగే వాహనాలు ఈ రహదారిగుండానే వెళ్లాలి. గతంలో కరీంనగర్ నుండి వరంగల్ కు వెళ్లాలంటే రెండు గంటలకు పైగా సమయం పట్టేది. దీంతో కార్లల్లో వెళ్లే వారికి సుమారు గంటకు పైగా సమయం సర్దుబాటు అవుతోంది.

**ప్రమాదాల బెడద**

కరీంనగర్ వరంగల్ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పనులు మూడేళ్ల క్రితమే ప్రారంభమయ్యాయి. అనుకున్న లక్ష్యాన్ని కంటే ఆలస్యంగానే రోడ్డు నిర్మాణం జరిగింది. అయితే రోడ్డు నిర్మాణ కంపెనీ ప్రభుత్వ నిబంధనలను విచ్చలవిడిగా ఉల్లంఘించినట్టు ఆరోపణలు ఉన్నాయి. శివారు గ్రామాల నుండి పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా మట్టిని రోడ్డు నిర్మాణానికి తీసుకువచ్చారు. నిర్మాణ సమయంలో ప్రమాణాలను పాటించకపోవడంతో దుమ్ము ధూళితో ప్రజలు ఇబ్బంది పడ్డారు. నిర్మాణ సమయంలోను పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగి పలువురు మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. నిర్మాణ కంపెనీ టిప్పర్ల కింద పడి పలువురు చెందినప్పటికీ కంపెనీ బాధ్యతగా వ్యవహరించలేదని విమర్శలు ఉన్నాయి. రోడ్డు నిర్మాణం జరిగిన తర్వాత కూడా ప్రతిరోజు ఎక్కడో ఓచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డుపై వాహన వేగం గంటకు 100 కిలో మీటర్లు ఉంది. దీంతో అత్యంత వేగంగా వాహనాలు వెళుతున్నాయి. ఒకవేళ ఏదైనా వాహనం రోడ్డుపై బ్రేక్ డౌన్ అయితే.. అది పక్కన నిలుపుకునే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎక్కడైనా ట్రక్కులు నిలిచిపోతే వెనుక వైపు నుండి వేగంగా కార్లు వచ్చి ఢీకొని ప్రయాణికులు చనిపోతున్న సందర్భాలు ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ ఏ విధంగా స్పందిస్తాయో చూడాలి. కొత్తగట్టు వద్ద సర్వీస్ రోడ్డు లేకపోవడంతో కచ్చితంగా టోల్గేట్ దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళాశాల వాహనాలకు అలాగే ప్రైవేటు, ట్యాక్సీ వాహనాలకు రోడ్ ట్యాక్స్ ఇకనుండి భారం కానుంది. అయితే కొత్త హైవే రోడ్డుపై హనుమకొండ నుండి హుజురాబాద్ మీదుగా సింగపూర్ వరకు మాత్రం ఎలాంటి టోల్ ట్యాక్స్ ఉండబోదు. ఒకవైపు కొత్త రోడ్డు ప్రారంభమై తొందరగా గమ్యానికి చేరుతున్నామన్న సంతోషం, మరోవైపు టోల్ ట్యాక్స్, రోడ్డు ప్రమాదాల ఆందోళన ప్రజల్లో వ్యక్తం అవుతోంది.

## కనకదుర్గ అమ్మవారికి వసంతోత్సవం

**-స్కందమాత రూపంలో కనక దుర్గ అమ్మవారు దర్శనం**

**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 15 :** కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం కనక దుర్గ అమ్మవారు స్కందమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం నిత్యకలశ పూజ,లలితాపారాయణం నక్షత్ర హారతి, మహిళలు, భవానీ దీక్ష స్వాములతో ,భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది అనంతరం భక్తులకు అల్పాహారం అందించడం జరిగింది. సాయంత్రం అమ్మవారిని అనేక రకాల పండ్లతో అలంకరణతో అమ్మవారికి వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. పండ్ల రసాలచే అభిషేకం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగిందని కనక దుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

# 14 గంటల్లోనే పవన్ సింగ్ హత్య కేసు ఛేదించిన పోలీసులు

**-టైల్స్ వర్క్ కాంట్రాక్టర్ పవన్ సింగ్ హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్**

**-డబ్బుల కోసమే హత్య చేసినట్లు పోలీసుల వెల్లడి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో సంచలనం సృష్టించిన టైల్స్ వర్క్ కాంట్రాక్టర్ పవన్ సింగ్ హత్య కేసును పోలీసులు కేవలం 14 గంటల్లోనే ఛేదించారు,డబ్బుల కోసం తమతో కలిసి పనిచేస్తున్న టైల్స్ పనుల కూలీలు మృతునికి వరుసకు బావమరిది అయిన రాజస్థాన్కు చెందిన జోగిందర్ ఉత్తరఖండ్కు చెందిన శివంఆగ్రా ఉత్తర ప్రదేశ్కు చెందిన టైల్స్ కాంట్రాక్టర్ పవన్ను (28)ఇంట్లో కూరగాయలు కోసే కత్తితో 14వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో మెడపై గొంతుపై కోసి ఛాతిపై పొడిచి హత్య చేసి తలుపులు పెట్టి పవన్కు చెందిన ద్విచక్ర వాహనంపై పరారైనట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.ఈ కేసులో ప్రధాన నిందితులుగా పేర్కొంటున్న ఉత్తరప్రదేశ్కు చెందిన జోగిందర్, శివమ్లను వీర్నపల్లి ఎస్సై లక్ష్మణ్ ప్రత్యేక పోలీసు బృందం రైల్వే స్టేషన్లో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసింది. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

**ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ మీడియా సమావేశం**

గురువారం ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ కత్తురోజు నాగేంద్రచారి హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.గొల్లపల్లి గ్రామంలో జరిగిన ఈ హత్యపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు వివరించారు.సీఐ ఓ. వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసి,నిందితులు పరారైన మార్గాలు,అందుబాటులో ఉన్న ఆధారాలపై దృష్టి సారించారు.

**టైల్స్ కాంట్రాక్టర్ పవన్ సింగ్ హత్య**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పవన్ సింగ్ టైల్స్ వర్క్ కాంట్రాక్టర్గా పనిచేస్తున్నాడు. వివిధ ప్రాంతాల్లో నూతనంగా నిర్మిస్తున్న భవనాలకు టైల్స్ బిగించే పనులు చేపడుతూ,తన రాష్ట్రానికి చెందిన ఇతర కూలీలను కూడా పనుల నిమిత్తం తీసుకువచ్చే వాడని తెలిసింది.ఈ క్రమంలో గొల్లపల్లి గ్రామంలో పనులు నిర్వహిస్తున్న సమయంలో పవన్ సింగ్ హత్యకు గురయ్యాడు.గొల్లపల్లిలోని శాతవాహన కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన భవనానికి సంబంధించిన గదిలో ఈ ఘటన వెలుగుచూసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.అనంతరం పంచనామా నిర్వహించి, హత్య జరిగిన గది, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.క్లూస్ టీమ్ సహాయంతో కీలక ఆధారాలను సేకరించి దర్యాప్తు చేపట్టారు.

**డబ్బుల కోసమే హత్య చేసినట్లు వెల్లడి**

పోలీసుల దర్యాప్తు ప్రకారం.. పవన్ సింగ్‌తో కలిసి పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్కు చెందిన కూలీలు జోగిందర్, శివమ్ డబ్బుల కోసం ఈ హత్యకు పాల్పడినట్లు వెల్లడైంది. హత్య అనంతరం అక్కడి నుంచి పరారైన ఇద్దరు నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కేసును సవాలుగా తీసుకున్న సీఐ వెంకటేష్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం సాంకేతిక, ఇతర ఆధారాల సహాయంతో దర్యాప్తును ముమ్మరం చేసింది.ఈ క్రమంలో పరారీలో ఉన్న జోగిందర్, శివమ్లను రైల్వే స్టేషన్లో గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి, చట్టపరమైన ప్రక్రియ పూర్తిచేసి రిమాండ్కు తరలించినట్లు డీఎస్పీ నాగేంద్రచారి మీడియాకు వివరించారు.

**పోలీసు బృందానికి డీఎస్పీ అభినందనలు**

హత్య జరిగిన కొద్ది గంటల్లోనే దర్యాప్తును వేగవంతం చేసి, 12 గంటల్లో నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ నాగేంద్రచారి అభినందించారు. ఈ కేసులో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డు అందించేందుకు సిఫారసు చేస్తానని తెలిపారు.గొల్లపల్లిలో టైల్స్ వర్క్ కాంట్రాక్టర్ పవన్ సింగ్ హత్య స్థానికంగా కలకలం రేపగా, పోలీసులు వేగంగా స్పందించి నిందితులను పట్టుకోవడంతో కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది.మీడియా సమావేశంలో ఎల్లారెడ్డి పేట సి ఐ ఓ.వెంకటేష్,ఎల్లారెడ్డి పేట ఎస్ ఐ ఎన్.రమేష్ గౌడ్,వీర్నపల్లి ఎస్ ఐ లక్ష్మణ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల...

**మొదటి పేజీ తరువాయి...** మీటర్ల పొడవుతో అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు సంబంధించిన కూల్చివేత పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని, కోటిలింగాల ఆలయ కూల్చివేత పూర్తయినందున అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు రానున్న నేపథ్యంలో రోడ్లపై ఎట్టి పరిస్థితులలో ట్రాఫిక్ జామ్ జరగకుండా ముందస్తు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాహనాలు సులభతరంగా వెండే విధంగా రూట్ మ్యాప్ లను సిద్ధం చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ పుష్కరాలకు సంబంధించిన పనులు వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. మే 31,2027 నాటికి ప్రతిపాదించిన పనులు పూర్తి చేసుకోగలిగితేనే పుష్కరాలకు వచ్చే కోట్లాది భక్తులకు అసౌకర్యం కలగకుండా ధార్మికంగా పుణ్యస్నానాలు దైవదర్శనం సజావుగా జరుగుతుందని ఆదేశాగా మనం ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. గత పుష్కర స్నానాల సమయంలో మురికి నీరు, కొంత గోదావరి నదిలో కలవడం వల్ల వివాదం అయిందని ఆ పరిస్థితి రాబోయే పుష్కరాల సమయంలో ఎట్టి పరిస్థితుల్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సివరేజ్ పనుల కోసం అవసరమైతే అదనపు బడ్జెట్ కేటాయించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని దేశంలో ఈ పనులు వేగవంతంగా నాణ్యతతో చేపట్టే వారిని గుర్తించి తీసుకొని రావాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ 2015 గోదావరి పుష్కరాల సమయంలో సుమారు 1.50 కోట్ల మంది భక్తులు వచ్చారని, 2027 పుష్కరాలకు సుమారు 2.40 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఒక్క ధర్మపురి ప్రాంతానికే సుమారు కోటి మంది భక్తులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ అంచనాల ఆధారంగా మండలాలు, ఘాట్ల వారీగా భక్తుల రాకపోకలను విశ్లేషించి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో కోటి మంది, ధర్మపురి మండలంలో 60 లక్షల మంది, వెల్గటూర్లో 40 లక్షల మంది, ఇబ్రహీంపట్నంలో 23 లక్షల మంది, మల్లాపూర్లో 15 లక్షల మంది, రాయికల్లో 5 లక్షల మంది, బీర్పూర్లో 2 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ధర్మపురి ప్రాంతంలో హనుమాన్ గడ్డ ఘాట్, పాత వీఐపీ ఘాట్, మంగలి ఘాట్, హరిత ఘాట్, మహాలక్ష్మి ఘాట్ తదితర ఘాట్లతో పాటు వెల్గటూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, బీర్పూర్, రాయికల్ మండలాల్లోని వివిధ గ్రామాల వద్ద ఘాట్ల అభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులకు సంబంధించి మొత్తం రూ.226.41 కోట్ల బడ్జెట్ మంజూరైందని కలెక్టర్ తెలిపారు. ఇందులో టైర్-1 పనులకు రూ.206.42 కోట్లు, టైర్-2, టైర్-3 పనులకు రూ.19.99 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, నీటిపారుదల, దేవదాయ, ప్రజారోగ్యం, విద్యుత్, మున్సిపల్, పర్యాటక, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వైద్య శాఖకు సంబంధించిన అధికారిక ప్రభుత్వ ఉత్తర్వులు ఇంకా విడుదల కావాల్సి ఉందని పేర్కొన్నారు. ధర్మపురిలో ప్రస్తుతం ఉన్న ఘాట్ను 270 మీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.22.16 కోట్లతో పనులు చేపట్టగా, టెండర్లు ఖరారై పనులు ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. ధర్మపురిలో కొత్తగా 30 మీటర్ల ఘాట్ నిర్మాణానికి రూ.6 కోట్లు, కోటిలింగాలలో 210 మీటర్ల ఘాట్ అభివృద్ధికి రూ.16.13 కోట్లు కేటాయించినట్లు వివరించారు. రాయపట్నం, తిమ్మాపూర్, రాజారం, ఎర్దండి, కోమటి కొండాపూర్, బర్రిపూర్, వేములకుర్తి, రత్నాలమడుగు, ఫకీర్ కొండాపూర్, వర్గొండ తదితర ప్రాంతాల్లో కొత్త ఘాట్ల నిర్మాణం, నిర్వహణ పనులకు రూ.11.99 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ధర్మపురి వీఐపీ ఘాట్ రహదారి నిర్మాణం, రెండు వంతెనలు, హెలిపాడ్ ఏర్పాటుకు సంబంధించిన పనులు, నంది విగ్రహం నుంచి ధర్మపురి ఆలయం వరకు సీసీ రోడ్డు విస్తరణ, కోటిలింగాల ఆలయానికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తదితర పనుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. కమలాపూర్, తిమ్మాపూర్, అక్కయపల్లి రహదారులు, వివిధ బైపాస్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో రూ.15 కోట్లతో 46 అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరయ్యాయని, వీటిలో 33 పనులకు ఎల్ఓఏ జారీ చేసినట్లు కలెక్టర్ వివరించారు. మిగిలిన పనులకు టెండర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

# వార్షిక శుక్రవారోత్సవానికి ఏర్పాట్లు

## -భక్తుల భాగస్వామ్యంతో ప్రత్యేక పూజలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

వైవిధ్యాలు గల పలుదేవాలయాల సముదాయంతో వెలుగొందుతున్న ప్రాచీన సుప్ర సిద్ధ గోదావరీతీరస్థ తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఏడాదిపాటు నిర్వహించే వార్షిక శుక్రవారోత్సవాన్ని అక్టోబర్ 16వతేదీ నుండి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నారు. శ్రీమహావిష్ణువు దుష్టశి క్షణ, శిష్టరక్షణకై ఎత్తిన ప్రతి అవతారం లోనూ శ్రీహరి వెంట శ్రీదేవి ఆదర్శసతిగా అవతారాలు దాల్చింది. అందుకే శ్రీమహా విష్ణువు తన వక్షస్థలంలో శ్రీదేవికి శాశ్వత నివాస స్థానాన్ని కల్పించి ఇతోధిక ప్రేమాభిమానాలను చాటి చెప్పారు. క్షీరోద సంభవాం...పాలస ముద్రంలో జన్మించిన లక్ష్మీదేవి ప్రీతిపాత్రుడై క్షీరాబ్ధిపై శయనించిన వైకుంఠ వాసునికి లక్ష్మీదేవి జన్మస్థానమైన క్షీరమంటే అత్యంత ఇష్టము. అందుకే మహావిష్ణువు క్షీరాభిషేకానికి సంతుష్టుడై,



సకల కోర్కెలు నెరవేరుస్తాడని ప్రతీతి. కృతేతు నారసింహాభూత్ త్రేతాయం రఘునందన...ద్వాపరే వాసుదేవశ్చ కలౌ వేంకట నాయకః కృతయుగంలో శ్రీనృ సింహునిగా,త్రేతాయుగంలో శ్రీరామునిగా,ద్వాపరయుగంలో శ్రీకృష్ణునిగా,కలియుగంలో శ్రీవేంకటనాయకునిగా అవతరించాడు శ్రీమహా.విష్ణువు,శ్రీయాధ్య స్థిత వక్షసం...లక్ష్మీదేవి నివాస స్థానమైన వక్షము గల శ్రీవేంకటేశ్వరునికి, భృగువారే హరే:ప్రియం... లక్ష్మీవార మైన శుక్రవారం నాడు క్షీరాభిషేకం సర్వ శ్రేష్ఠం మరియు స్వామి వారికి ప్రీతి పాత్రము.తనకిష్టమైన దానిని సమర్పించే వారికి ఇష్టమైనవి ఇచ్చే వరదుడు అయిన శ్రీవేంకటేశ్వరుని శు క్రవారోత్సవ సందర్భంగా నిర్వహించే క్షీరాభిషేకం విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నది.గ్రహదోష, గృహదోష, సర్వబాధ నివారణకు, సర్వాభీష్ట సిద్ధికి,ఆయురారోగ్య, ఐశ్వర్య, వ్యాపారాభివృద్ధికై ధర్మపురి క్షేత్రంలోని దేవస్థానంలో గల ప్రధానాలయమైన శ్రీవేంక టేశ్వర స్వామి దేవాలయంలో కలియుగ దైవానికివార్షిక శుక్ర వారోత్సవం 16వ తేదీ శుక్రవారం నాడు ప్రారంభం కానుంది. ఆరోజు మొదలుకొని సంవత్సర కాలం పాటు ప్రతి శుక్రవారం క్షీరాభిషేకం, కుంకుమార్చన, మూల మంత్ర జపము, సహస్ర నామార్చనతో పాటు, వ్యాపారా భివృద్ధికై ప్రత్యేకించి శ్రీలక్ష్మీ జపము నిర్వహిస్తున్నారు.దీనికై టికెట్లు తీసుకున్న భక్తులకు పూజలు జరిపి వారికి స్వామివారి ఫోటో,ప్రసాదం అందించ బడుతుందని,ప్రతివారం కార్యక్రమంలో పాల్గొనజాలని భక్తులకు,గోత్ర నామాలతో పూజలు నిర్వహిస్తామని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎసి, ఇఓ శ్రీనివాస్ తెలిపారు.

**మహాలక్ష్మీ హోమ కార్యక్రమం**

ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 16 నుంచి సంవత్సరం పాటు శుక్రవారాల రోజున ధాన్యభివృద్ధికి,రుణ విమోచనకు, ఆరోగ్యాభివృద్ధికి,ఉద్యోగ ప్రాప్తికి, మనశ్శాంతికి,వివాహం కావడానికి లక్ష్మీ హోమ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇఓ శ్రీనివాస్ తెలిపారు.ప్రతి శుక్రవారం ఉదయం జరిగే ఈకార్యక్రమంలో ఒక సారి చెల్లింపుతో సంవత్సరం వారి గోత్రనా మాలతో లక్ష్మీహోమం నిర్వహింపజేసి, చీర,ఉత్తరీయం,ఫోటో,లడ్డూ,లక్ష్మీ యంత్రం ప్రసాదము అందజేస్తామని ఆయన వివరించారు.ప్రత్యేక కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించి, తీర్థప్రసా దాలు స్వీకరించి, దైవకృపకు పాత్రులై ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఇఓ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 15 :** బూత్ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని జిల్లా బిజెపి కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం గురువారం వాసవి ఫంక్షన్ హాల్‌లో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బూత్ స్థాయిలో పార్టీని బలో పేతం చేయాలని శక్తి కేంద్రాల్లో బూతు స్థాయిలో పార్టీ



కార్యక్రమాలు నిర్వహించారు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలాన్నిటిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సేవా సంకల్పయాన్ కార్యక్రమము నడుస్తు న్నందున లబ్దిదారులందరినీ కూడా గుర్తించి వారికి నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి సేవలను వివరించాలని అలాగే అంగన్వాడి టీచర్ల అందరిని కూడా ఎస్ఐఆర్‌లో సేవ చేసినందున సన్మానం చేయాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్, ధర్మపురి యువమోర్చా పట్టణ అధ్యక్షులు మండలోజీ సూరజ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సోమిశెట్టి శివ సాయి, జిల్లా ఎండోమెంట్ కో కన్వీనర్ కలకోట రాజు, జిల్లా బీసీ మోర్చా కార్యదర్శి పోతంశెట్టి శేఖర్, కార్యదర్శులు కొండవీని శివ, ఠాగూర్ రాకేష్, కోశాధికారి సంఘీ రాజేష్, నాయకులు అప్పం శ్రీనివాస్, కొత్తకొండ రాజు, ఆనందాస్ నవీన్, కాసారపు వెంకటేష్, శ్యామ్ రావు నాగులు, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# స్కందమాత అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

## -జగిత్యాలలో వైభవంగా సాగుతున్న 5వ రోజు దుర్గ నవరాత్రి ఉత్సవాలు

**చురకలు విలేకరి,జగిత్యాల, అక్టోబర్ 15 :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు గురువారం జగిత్యాల పట్టణంతో పాటు రూరల్, బుగ్గారం మండలాల్లో అమ్మవారు శ్రీ స్కందమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

**స్కందమాత వైశిష్ట్యం:**

నవదుర్గలలో ఐదవ అవతారమే స్కందమాత. కుమారస్వామి అయిన స్కందుని తల్లి కావడం వల్ల ఈ పేరు వచ్చింది. నాలుగు భుజాలతో, ఒక చేతిలో స్కందుడిని ఒడిలో కూర్చోబెట్టుకుని, మరో రెండు చేతుల్లో



కమలాలను ధరించి, ఒక చేతితో అభయమిస్తూ, సింహ వాహనంపై దర్శనమిస్తుంది. ఈ తల్లిని పూజిస్తే సంతాన సౌభాగ్యం, బుద్ధి, జ్ఞానం, రక్షణ లభిస్తాయని, మోక్ష ప్రదాయిని అని పురాణాలు చెబుతున్నాయి.

**జయదుర్గ సేవా సమితిలో పూజలు**

జగిత్యాల పట్టణంలోని శ్రీరామ్ థియేటర్ దగ్గరలోని జయదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు 5వ రోజు స్కందమాత అలంకారంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు,చండీ పారా యణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ,బిట్టు, సింగారావు,కౌన్సిలర్ ఆరవలక్ష్మి,భక్తులు పాల్గొన్నారు.

**పొలాస ఆలయాల్లో మహిళలకు చీరల పంపిణీ, కుంకుమ పూజలు:**

జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని సహస్ర లింగాల ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ నలమాసు గంగాధర్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణోత్తములు చండీ హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

జగిత్యాల మార్కండేయస్వామి ఆలయం, వనదుర్గ సేవా సమితి (మోతె రోడ్ ఎల్లమ్మ ఆలయం),అష్టలక్ష్మి ఆలయం వద్ద దుర్గమాతకు అత్యంత భక్తి శ్రద్ధాల తో దీక్ష స్వాములు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యకమాల్లో కౌన్సిలర్లు మ్యానపురి పవిత్ర మహేష్,అరవ లక్ష్మి -ఏసీఎస్ రాజు, భూషణం,జలంధర్, ఎన్నం రాంరెడ్డి - వాణి, ఎన్నం కిషన్ రెడ్డి - మంజుల దంపతులు, సార మాధురి,ఆయన్స్ రెడ్డి,ఆధ్వి రెడ్డి,సార మెహన్ రెడ్డి - సరోజన దంపతులు, గంప వేణు, అవారి కైలాసం,సత్తయ్య, మహేందర్, జలంధర్,రాజు,నర్సాగౌడ్, దశర్తి పూర్ణచ్చందర్, మల్లేశం,జంగా శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్,రమేష్,నక్క రాజు, పాదం కొమురయ్య,మూల శ్రీనివాస్ గౌడ్, మహిళలు, దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# నేడు నూతన సబ్ స్టేషన్‌కు భూమిపూజ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలోని నూకపల్లిలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు నేడు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమిపూజ చేయనున్నారు. గురువారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూకపల్లి ప్రాంతంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుండటంతో కొత్త సబ్ స్టేషన్ కోసం డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కోరగా నూతన సబ్ స్టేషన్ మంజూరు చేశారన్నారు.గతంలో ఇక్కడ 4,520 డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మంజూరు కాగా, 2024 ముందు 107 మీటర్లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం 3,687 కనెక్షన్లు ఉన్నాయని, కొత్త ఇందిరమ్మ ఇళ్లతో కలిపి 5,600కు పైగా కనెక్షన్లు అవసరమవుతాయని తెలిపారు. కొత్త సబ్ స్టేషన్ తో నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రసునాంబ, ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, హౌసింగ్ పీడీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కందమాతగా అమ్మవారి దర్శనం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**



ధర్మపురి క్షేత్రస్థ శ్రీ రామలింగేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా పంచమ దినాన గురు వారం శ్రీ శారదామాత స్కందమాత రూపధారిణియై ప్రత్యేక పూజలు అందుకున్నది. దుర్గామాత పంచమ స్వరూపం స్కందమాతగా ప్రసిద్ధి గాంచింది. స్కంద భగవానుడు కుమార, కార్తికేయ నామాలతో వ్యవహరింప బడతాడు. దేవాసుర సంగ్రామంలో ఈయన దేవ సేనాధిపతిగా నిలిచాడు. మయూర వాహనుడైన స్కంద భగవానుడు పురాణాలలో శక్తి ధరుడనీ, కుమారుడనీ పిలవ బడతాడు. స్కంద దేవుని జనని కావడం వల్లనే దుర్గామాత పంచమ స్వరూపం స్కంద మాతగా ఖ్యాతి నంది, ఉపాసించ బడుతుంది. ఈ నాడు పంచమ దినాన సాధకుని మనస్సు 'విశుద్ధ చక్రం'లో లయమై ఉంటుంది. స్కందదేవుడు బాల రూపంలో తల్లి ఒడిలో ఆసీనుడై ఉంటాడు. స్కందమాతృ స్వరూపిణికి చతుర్భు జాలుండి, ఈమె దక్షిణంగా ఉన్న పైకి లేచిన చేతిలో స్కంద బాలుడిని ఒడిలో కూర్చో బెట్టుకుని, ఎత్తుకుని ఉంటుంది. పైన ఉన్న కింది చేయి వర ముద్రలో ఉంటుంది. రెండు చేతుల్లో పద్మాలు, సంపూర్ణంగా శుభ్రవర్ణంలో రాజిల్లే తల్లి కమాలాసనంపై విరాజమానమై ఉంటుంది. అందుకే పద్మాసనా దేవి యని పిలువ బడుతుంది. నవరాత్రులలో పంచమ దినానికి ప్రత్యేకత ఉంది. స్కందమాత ఉపాసన వల్ల సాధకుని కోరికెల్లా తీరుతాయి. పరమ శాంతి, సుఖా అనుభవం కలిగి, మోక్ష ద్వారాలు తెరుచు కుంటాయి.

**స్కంద మాతృమూర్తికి ప్రత్యేక పూజలు**

గురు వారం శారదా దేవి మందిరాన వేద పండితులు, ఋత్వికులచే మహా సంకల్పము, పృద్వీ, కలశ, గణపతి పూజ, స్వస్తిః పుణ్యాహ వాచనము, ఋత్విక్ వరణం, అఖండ దీప స్థాపన, నవగ్రహ, వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, అంకురా రోపణ, మాతృక, సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి. ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము, అమ్మ వారికి 'చతుషష్టి పూజ, శ్రీ చక్రమునకు కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణలు జరిగినవి. కన్యకా సువాసిని పూజలు జరిగినవి. దేవస్థానం ఇఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో,వేదపారాయణ దారులు బొజ్జ రమేష్ శర్మ, ఓంకార శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసా చార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, ద్యావళ్ళ సాయి, బలరాం, కృష్ణ ,అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.సాయంత్రము 6.00 గం.లకు శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల ఊరేగింపు సేవ " నంది వాహనం"పై పుర వీధుల గుండా నిర్వహించారు. అలాగే శ్రీనర్మదేశ్వర మందిరంలో ప్రతిష్ఠిత దుర్గామాతకు వేదవిదులు ఆధ్వర్యంలో, చండీ పారాయణం, చతుషష్టి పూజలు నిర్వహించగా, అశేష భక్తజనం పాల్గొన్నారు. టిటిడి కల్యాణ మండపంలో పూజలు గావించారు. దుర్గ గాయత్రి దేవాలయం, తిమ్మాపూర్ లో ప్రతిష్ఠిత దుర్గాదేవికి ప్రత్యేక పూజలు గావించారు.

## జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి

**-రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీని ఖండించిన జర్నలిస్ట్ నేత ఎన్నం కిషన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, అక్టోబర్ 15 :** వివిధ వర్గాలకు, సంస్థలను రక్షించడానికి ఉన్నటువంటి రక్షణ చట్టాలను జర్నలిస్టులకు సైతం వర్తింపజేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్నలిస్ట్ నాయకులు కోరుతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ ఇద్దరు రిపోర్టర్లు శేఖర్, సంపత్ లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టెజేఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.పోలీసుల అధికార దుర్వినియోగం, లంచాల వసూళ్లపై వార్తలు రాసినందుకే కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా ఉన్న విలేకరుల పట్ల సదరు ఎస్ఐ వ్యవహరించిన తీరు క్షమించరానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం ఎస్ఐని ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేయడం పరిష్కారం కాదని, పోలీసు ఉన్నతాధికారులు ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి, బాధ్యుడైన ఎస్ఐపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కిషన్ రెడ్డి కోరారు.

## జర్నలిస్టులపై దాడిని ఖండించిన తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం



**చురకలు, క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్, అక్టోబర్ 15 :** కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న జర్నలిస్టులు పొత్తూరు శేఖర్, సంపత్‌లను తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్‌తో పాటు ఫోరం నాయకులు పరామర్శించారు.గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ కరీంనగర్ నుంచి శేఖర్, సంపత్‌లను తీసుకెళ్లి పోలీస్ స్టేషన్‌లో థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. కోర్టులో హాజరుపరిచిన సమయంలో వారి గాయాలను గమనించిన న్యాయమూర్తి స్టేట్‌మెంట్ నమోదు చేసుకుని రిమాండ్‌ను తిరస్కరించి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు.ప్రస్తుతం వీరు కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఫోరం నాయకులు ఎస్సైని విధుల నుంచి తొలగించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరామర్శలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లేపాక రాజేష్, రాష్ట్ర గౌరవ సలహాదారులు సుంచు లింగయ్య, ప్రేమ్ కుమార్, రాష్ట్ర కోశాధికారి బొట్ల సదానందం, రాష్ట్ర సహాయ కార్యదర్శి అనిల్, కొట్టేపల్లి గంగరాజు, జిల్లా ఇన్‌చార్జి లంక స్వామి, కే. ఎల్లయ్య, జింక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సౌదీలో ప్రమాదవశాత్తు జగిత్యాల యువకుడు మృతి

**-స్వదేశానికి మృతదేహం తరలింపుకు సాటా కృషి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** సౌదీ అరేబియాలోని జిజాన్ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం యాకీనిపూర్ గ్రామానికి చెందిన కాశిరెడ్డి రాకేష్ మృతి చెందాడు. రిగ్గర్‌గా పని చేస్తున్న రాకేష్, జీఆర్పీ పైపుల మార్గం వద్ద విధులు నిర్వహిస్తుండగా క్రేన్ ప్రమాదంలో పైపు మీద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే అదే ప్రాంతంలో ఉంటున్న రాయికల్ కు చెందిన దాసరి శ్రీనివాస్, సాటా రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన మచ్చ, భారత్ లోని మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు భారత రాయబార కార్యాలయం రియాద్, కాన్సులేట్ జనరల్ జెడ్డాతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రవాస భారతీయుల సలహా మండలి ఉపాధ్యక్షులు మంద భీంరెడ్డితోనూ సమన్వయం చేస్తున్నారు. రాకేష్ మృతి పట్ల సాటా వ్యవస్థాపకులు మల్లేషన్, అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ, సర్వాణి విద్యాధరణి తదితరులు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని సాటా తెలిపింది.

# పాలనలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలం

**-రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి**

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, రాష్ట్రపతి పాలన విధించాలని, సీఎం రేవంత్ రెడ్డి పాలన వైఫల్యం చెందిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు పని చేయడం లేదంటే అది సీఎం అసమర్థత కాదా? వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు డ్రామా చేస్తున్నారన్నారు.సాగునీరు అందించే అవకాశం ఉండి నీరు ఇవ్వకపోవడం, విద్యుత్ ఉండి సరఫరా చేయలేక పోవడం రేవంత్ వైఫల్యానికి నిదర్శన మన్నారు.తెలంగాణ ఏర్పడినప్పుడు 7781.99 మెగావాట్లు ఉండగా కేసీఆర్ దూరదృష్టితో 20,191 మెగావాట్లకు ఉత్పత్తి సామర్థ్యం పెంచారన్నారు. రాష్ట్రంలో గరిష్ట డిమాండ్ 19,900 మెగావాట్లు దాటలేదని, కేసీఆర్ ప్రారంభించిన 4000 మెగావాట్ల యాదాద్రి ప్లాంట్ రాష్ట్రానికి ఆస్తిగా మారిందని, అయినా పూర్తిస్థాయిలో ఉత్పత్తి ఎందుకు చేయడం లేదని, మారాల్సింది అధికారులు కాదు, రేవంత్ రెడ్డే అని, సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య అంతర్గత విభేదాలతో రైతులను బలి చేస్తున్నారని, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా శాఖలు భట్టి వద్దే ఉన్నా సమీక్షకు ఎందుకు పిలవలేదని, మీ విభేదాల కోసం రైతాంగాన్ని బలి చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.రేవంత్ రెడ్డి తన వైఫల్యాన్ని స్వయంగా అంగీకరించారని, ఆయనకు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదని, ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించాలి. రేవంత్ పదవి ఊడితేనే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తిపై ఓపెన్ డిబేట్ కు సిద్ధమని సవాల్ విసిరారు.రేవంత్‌కు వ్యవసాయం తెలియదు, విద్యుత్ తెలియదు. ఇప్పటివరకు 760టీఎంసీల నీరు వృథాగా పోయింది. ఇప్పటికీ 22 వేల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మూడు వేల క్యూసెక్కుల కోసం మంత్రి వద్దకు వెళ్లి విడుదల చేయించాను. పొలాలు ఎండిపోతున్నాయి.యాసంగి లేదు, కనీసం ఉన్న పంటలను కాపాడేందుకు మరో 15 రోజులు వరద కాలువ, కాకతీయ కాలువలకు నీరు విడుదల చేయాలని,12 గంటల విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆయిల్నేని వెంకటేశ్వరరావు, వొల్లం మల్లేశం, దేవేందర్ నాయక్, కల్లేపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

### మెరుగైన వైద్యం

# అందుబాటులోకి తేవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ప్రజలకు సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండాలి**

**-ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**-ధర్మపురిలో ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ ప్రారంభం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల / ధర్మపురి, అక్టోబర్ 15 :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురి పట్టణంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి నూతన ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్, తాగునీటి పైపులైన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందన్నారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరాన్ని తగ్గించి, ప్రాథమిక వైద్య సేవలను గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురిలో నూతన ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. మహిళలు, గర్భిణులు, చిన్నారులు, వృద్ధులకు సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించేందుకు ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు చిల్డ్రన్ పార్కులు దోహదపడతాయని మంత్రి తెలిపారు. పిల్లలు ఆటపాటలతో ఆనందంగా గడిపేందుకు, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదిగేందుకు పార్కులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పార్కులు, ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా, సురక్షితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రజలు నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, యువతతో పాటు అన్ని వయస్సుల వారు ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. తాగునీటి పైపులైన్ల ప్రారంభంతో స్థానికంగా నీటి సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. సరఫరాలో అంతరాయాలు లేకుండా, పైపులైన్ల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ధర్మపురిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్, తాగునీటి పైపులైన్ల ద్వారా ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుతాయని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది విధులు నిర్వహించాలని, గ్రామస్థులకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పార్క్, ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా నిర్వహించడంతో పాటు, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఎంహెచ్ఓ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# కలంపై పోలీసుల జులుం తగదు

**-జర్నలిస్టులపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి**
**-మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు టేకుల సాగర్ డిమాండ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 15 :** జర్నలిస్టులపై దాడులు, పోలీసుల వేధింపులు అప్రజాస్వామిక మని, వార్తలు రాసిన జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు టేకుల సాగర్ డిమాండ్ చేశారు.గంభీరావుపేట ఎస్సై వ్యవహార శైలిపై వార్తలు రాసిన ఏక్ దమ్ న్యూస్ జర్నలిస్టు సంపత్, ఎడిటర్ పొత్తూరి శేఖర్‌లపై పోలీసులు విచక్షణారహితం గా దాడి చేసి,థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి, ప్రజలకు సమాచారాన్ని అందించే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.వార్తలు రాసినందుకు జర్నలిస్టులను వేధించడం భావప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించడమేనని టేకుల సాగర్ అన్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులపై విచారణ జరిపి, బాధ్యులు గా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు మాదిగ జర్నలిస్టు ఫోరం అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఫోరం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# హుజురాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో నాగుపాము ప్రత్యక్షం




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 15 :** హుజూరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో నాగుపాము కలకలం సుఖాంతమైంది. గురువారం కార్యాలయంలో రికార్డు రూమ్‌లోకి వెళ్లి దాక్కున్న నాగుపామును స్నేక్ క్యాచర్ అఫ్జల్ చాకచక్యంగా పట్టుకుని, నిర్మానుష్య ప్రాంతంలో విడిచిపెట్టడంతో అధికారులు, సిబ్బంది మరియు అర్జీదారులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పాము భయం తొలగిపోవడంతో కార్యాలయ పనులు యథావిధిగా ప్రారంభమయ్యాయి. కార్యాలయ ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించాలని పాములు రాకుండా చూడాలని కార్యాలయ సిబ్బంది కోరుతున్నారు.

# ఉద్యమకారుల గుర్తింపు కోసం ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఏర్పాటుపై హర్షం

**- సీఎం,మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం**



**చురకలు ప్రతినిధి మంథని, అక్టోబర్ 15 :** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం సీఎం ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ మాడ్యూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్వాగతిస్తూ మంథని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ డా. పిడమర్తి రవి ఆదేశాల మేరకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి డా. కావటి సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డా. కావటి సతీష్ మాట్లాడుతూ.. ఉద్యమకారులు 12 ఏళ్లుగా గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నారని, ఆన్‌లైన్ మాడ్యూల్ ఏర్పాటు ఉత్తర్వులు హర్షనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. జైలు జీవితం అనుభవించిన, కేసులు ఎదుర్కొన్న, గాయపడిన ఉద్యమకారులందరూ తమ ఆధారాలైన పేపర్ కటింగులు, ఫొటోలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మిరాల రామిరెడ్డి, సాధుల శ్రీనివాస్, తోకల మల్లేష్, అక్కపాక సంపత్, చిదురాల మధుకర్ రెడ్డి, ఎస్కే ముజీబ్, కోరవేన కుమార్,కాసిపేట మల్లేష్,ముష్క ఈశ్వరమ్మ, దాసరి శంకర్, కట్టేకొల విజయ్, దాడి శ్రీనివాస్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



**చురకలు ప్రతినిధి మంథని, అక్టోబర్ 15 :** మంథని డివిజన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 8 ఎంవీఏకు పెంచి గురువారం విజయవంతంగా ఛార్జింగ్ చేసినట్లు మంథని డీఈ వి.ప్రభాకర్ తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ మంథని సబ్‌డివిజన్, ఏక్లాస్‌పూర్ ఆపరేషన్ సెక్షన్ పరిధిలోకి వస్తుంది. పెరిగిన విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా పరిసర ప్రాంతాల వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు ఓవర్‌లోడ్ సమస్యలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ఆపరేషన్, మంథని, ఏడీ ట్రాన్స్‌ఫార్మర్స పెద్దపల్లి, ఏ ఆపరేషన ఏక్లాస్‌పూర్, ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్, పెద్దపల్లి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## గంగాపురిలో రైతులతో

# మెగా ఫీల్డ్ డే కార్యక్రమం



**చురకలు ప్రతినిధి మంథని, అక్టోబర్ 13 :** ఎల్ ఎస్ ఆర్ సీడ్స్ ఆధ్వర్యంలో మంథని మండలం గంగాపురి గ్రామంలో మెగా ఫీల్డ్ డే నిర్వహించారు. గంగాపురి గ్రామానికి చెందిన రైతు కొండ సంతోష్ పత్తి పొలంలో "ఫిదా బీజీ-2", "బ్రహ్మోస్ బీజీ-2" అనే పత్తి రకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి 7 గ్రామాల నుంచి సుమారు 248 మంది రైతులు హాజరై పంటను వీక్షించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి, ఆర్ఎస్ఎం నాంపల్లి తిరుపతి మాట్లాడుతూ.. ఫిదా బీజీ-2, బ్రహ్మోస్ బీజీ-2 రకాలు బరువైన, పెద్ద కాయలు, ఎక్కువ కొమ్మలతో అధిక దిగుబడిని ఇస్తాయని, పురుగు, దోమ, పేనుబంక వంటి తెగుళ్లను తట్టుకునే శక్తి కలిగి ఉన్నాయని తెలిపారు. రైతు కొండ సంతోష్ తో పాటు హాజరైన రైతులు పంట దిగుబడి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ దుర్గా దేవి ట్రేడర్స్, డీలర్స్ మహాలక్ష్మి ఫెర్టిలైజర్స్ ప్రతినిధులు, కరీంనగర్ సేల్స్ ఆఫీసర్ యు. మహేందర్, లక్షెట్టిపేట సేల్స్ ఆఫీసర్ జి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గర్జించిన సింగరేణి కార్మికులు

**-కదం తొక్కిన కార్మిక లోకానికి కృతజ్ఞతలు**
**-టిబిజికెఎస్ ఆర్ జి త్రీ అండ్ ఏపీఏ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 15 :**
కోల్బెల్ట్ ఏరియాలో కార్మికులు గర్జించింది అని ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కార్మిక వర్గం కేటీఆర్ సభతో గర్జించారని సింగరేణిలో జరిగే అన్యాయాలను కుంభకోణాలను తమ సంఘం చూస్తూ ఊరుకోదని కార్మికులకు కావలసిన పనిముట్లు గాని రక్షణ పరికరాలలో గాని అలసత్వం వహించే యాజమాన్యాన్ని ప్రశ్నిస్తామని సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, సింగరేణికి రావలసిన బకాయిలను కొరకై కార్మికుల సంక్షేమ కార్యక్రమాల్లో కానీ అదేవిధంగా నెలకు రెండు మెడికల్ బోర్డు పెట్టే విధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ కార్మికుల ప్రతి సమస్యలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముందు ఉంటుందని కార్మికులకు తెలియజేస్తూ నిన్నటి సభను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి మరియు బహిరంగ సభకు వచ్చిన పరిసర ప్రాంత ప్రజలకు అందరికీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్ జి త్రీ అండ్ ఏపీఏ డివిజన్ నాయకత్వం కృతజ్ఞతలు తెలిపారు.



# గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్

**-ఉన్నతాధికారుల నిర్ణయంతో పోలీసు శాఖలో చర్చ**



**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై శ్రీకాంత్‌ను ఉన్నతాధికారులు హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు.ఈ మేరకు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గంభీరావుపేటలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై శ్రీకాంత్‌ను పోలీస్ స్టేషన్ నుంచి హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసు శాఖలో ఉన్నతాధికారులు తీసుకున్న ఈ నిర్ణయంతో ఆయన స్థానంలో ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ 2 ఎస్ ఐ కి బాధ్యతలు ఇచ్చినట్లు సమాచారం.

# భైంసా గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులపై ఎస్పీ సమీక్ష

**చురకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్, 15 :** నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల గురువారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరంగా విచారణ చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. కుటుంబ




వివాదాలకు సంబంధించి షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించి,సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. భైంసాలోనే కౌన్సెలింగ్ సదుపాయం కల్పించడంపై బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గత గ్రీవెన్స్ డే కార్యక్రమాల్లో అందిన పెండింగ్ ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు.పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి,బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి,పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్‌డే కార్యక్రమం ఉపయోగకరమైన వేదికగా నిలుస్తోందని ఎస్పీ పేర్కొన్నారు

# జర్నలిస్టులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**-టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా దాడుల వ్యతిరేక కమిటీ కో కన్వీనర్ సురభి శ్రీధర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 15 :** వార్త కథనాలు ప్రచురించినందుకు 'ఏక్ దమ్ న్యూస్' జర్నలిస్టులు సంపత్, ఎడిటర్ పొత్తూరి శేఖర్‌పై పోలీసులు దాడి చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మల్లావర్జుల వంశీవిద్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు పి. విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్, టికె శ్రీనివాస్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యుడు సామల హరికృష్ణ, దాడుల వ్యతిరేక కమిటీ జిల్లా కన్వీనర్ చింతకింది చంద్రమొగిలి, కో కన్వీనర్ సురభి శ్రీధర్, జిల్లా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ పోతరాజు సమ్మయ్య డిమాండ్ చేశారు. బాధ్యులైన గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్‌తోపాటు సంబంధిత పోలీసులను సస్పెండ్ చేసి, క్రిమినల్, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ లో సీసీ కెమెరాల దృశ్యాలు, అరెస్టు రికార్డులు, వైద్య నివేదికలు సహా కీలక ఆధారాలను భద్రపరచాలని కోరారు. బాధితులకు రక్షణ కల్పించి, వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రభుత్వం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# విద్యానగర్‌లో ఘనంగా చండీ హోమం

**-అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ వి. నవీన్ చంద్ ఐపీఎస్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 15 :** హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరణ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ వి. నవీన్ చంద్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మేలు జరగాలని, పండుగలను ప్రశాంత వాతావరణంలో ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన చండీ హోమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వైష్ణవి మురళి మంచికట్ల, దామెర అనుషా--అనురాగ్, గురుస్వామి నటరాజ్ బుర్ర, ఎల్.వి. అర్జున్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్,15 :** నిర్మల్ జిల్లా బైంసా మండలశీ లోని వానల్పాడు గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా స్వయంభుగా వెలసిన శ్రీ సింహ సహిత దుర్గామాత అమ్మవారి ఆలయంలో ముధోల్ మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి నిర్వహించారు.వారితో పాటు ఉపసర్పంచ్ సాయి రెడ్డి,మాజీ సర్పంచ్ రాంకుమార్, రాహుల్, గంగాధర్ పటిల్, భూచ్చన్న, ఆశన్న, నారాయణ, భోజరం, హరీష్ పటిల్, సాయిరెడ్డి, రాము, చిన్ను, అనిల్, రాజు మరియు ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 15 :** వీణవంక మండల పరిధిలోని కొండపాక మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను వీణవంక పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి ఇసుక తరలిస్తున్న డ్రైవర్ ఈదునూరి రాజు (36), ట్రాక్టర్ యజమాని నల్లగాశ శ్రీనివాస్ (42)లపై చట్టపరమైన కేసులు నమోదు చేశారు. రవాణాకు ఉపయోగించిన ట్రాక్టర్ టీఎస్ 02ఖీ డి 4264, ట్రాలీ ఏ.పీ. 15దీజు 9619 లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

## సిరిగిరి ఆలయంలో వైభవంగా గిరి ప్రదక్షిణ ప్రారంభం

**చురకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్, 15 :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక నందిగుండం సిరిగిరి ఆలయంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభమైంది. భక్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామివారిని దర్శించు కుంటున్నారు. గిరి ప్రదక్షిణతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి.



స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని భక్తులు ప్రార్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కొండాజి.వెంకట్‌చారి,ఆలయపురోహితులు శివ చంద్ర చారి మరియు భవాని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాభవాని సవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు

**-భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు**

**-భక్తులకు అన్నప్రసాద వితరణ**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అవతారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు.దుర్గాదేవి మండపం ఆవరణలో 150 మంది మహిళలు ఘనంగా భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఆరవ వార్షికోత్సవం సందర్భంగా పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద్ శర్మ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించగా, గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దుర్గాదేవికి కుంకుమ పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో దుర్గాదేవి మండపం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాచర్ల బొప్పాపూర్ ఏఎంసి వైస్ చైర్మన్ నంది కిషన్ ఉమా దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులకు అన్నప్రసాదం అందించి సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి భావంతో కొనసాగుతున్నాయి. అమ్మవారిని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండాడి కృష్ణారెడ్డి సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఒడ్నాల నరసయ్య, స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఉపసర్పంచ్ బందారపు బాల్రెడ్డి , సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి చెన్ని బాబు గుండాడి రాంరెడ్డి బండారి బాల్రెడ్డి మేగి నరసయ్య , ఉప సర్పంచ్ జజ్జరీ దేవేందర్ ముదిరాజ్ బిజెపి పార్టీ నాయకులు సందుపట్ల లక్ష్మారెడ్డి, వార్డు మెంబర్లు వివిధ పార్టీల నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు మొక్కులు చెల్లించుకున్నారు, శ్రీ దుర్గ భవాని సేవా సమితి ప్రతినిధులు వడ్నాల భాస్కర్, నంది నరేష్ జవాజి సంజీవ్ మీసం హరీష్ బాధ రమేష్ రాజిరెడ్డి సాయి, ప్రణయ్ దేవయ్య ల ఆధ్వర్యంలో కుంకుమ పూజ అన్నప్రసాద కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

## ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 14 :** జగిత్యాల రూరల్ మండలం సోమన్ పల్లి గ్రామానికి చెందిన గీత పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోమన్ పల్లి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద కళ్యాణ మండపం నిర్మాణానికి,ఎల్లమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.వినతిపై సానుకూలంగా పరిశీలించి ఆలయఅభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సోమన్ పల్లి,సంఘంపల్లి గీతాపారిశ్రామిక సహకారసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,అక్టోబర్ 15 :** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణానికి చెందిన కొండాడి కవితకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన రూ.1,00,116 చెక్కును, సారంగాపూర్ మండలం లచ్చకపేట గ్రామానికి చెందిన జంగం కోమురయ్యకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.30 వేల చెక్కును గురువారం ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అడ్వాయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, కో-ఆప్షన్ సభ్యుడు గట్టు సతీష్, సమిండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్ చీటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ సమాజ మార్గదర్శకులు

**-అడిషనల్ కలెక్టర్ నారోజు ప్రసూనాంబ**



**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 15 :** జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)గా నారోజు ప్రసూనాంబ పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో  సీనియర్ సిటిజెన్ల, పెన్షనర్ల జిల్లా ప్రతినిధులు ఆమె ఛాంబర్లో కలిసి పుష్ప గుచ్చాలు అందించి స్వాగతిస్తూ శు భాకాంక్షలు తెలిపారు.సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ముద్రించిన వృద్ధుల చట్టం పిలుపు పత్రికలను ఆదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరా ధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తున్న హరి అశోక్ కుమార్ ను, వారి సంఘాల ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యాక్షులు పి.సిహన్మంత్ రెడ్డి,జిల్లా నాయకులు పూసాల అశోక్ రావు,ఎం.డి.యాకూబ్, వెల్మల ప్రకాష్ రావు,బొల్లం విజయ్, జిల్లా,డివిజన్,మండలాల సీనియర్  సిటిజెన్స్,పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డులు లేకుండా అద్దెకు ఇళ్లిస్తే చర్యలు తప్పవు

**-ఇంటి యజమానులకు డీఎస్పీ నాగేంద్రాచారి హెచ్చరిక**

**-అద్దెదారుల వివరాలు పోలీసులకు అందించాలి**

**-అనుమానితులపై అప్రమత్తంగా ఉండాలి**



**చురుకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇంటి యజమానులకు పోలీసులు కీలక హెచ్చరిక జారీ చేశారు. అద్దెకు వచ్చే వ్యక్తుల పూర్తి వివరాలు, సరైన గుర్తింపు కార్డులు సేకరించిన తర్వాతే ఇళ్లు, గదులు అద్దెకు ఇవ్వాలని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రాచారి స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా ఇంటి యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ నాగేంద్రాచారి మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి వచ్చి అద్దెకు నివాసం ఉండేవారి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అద్దెకు దిగే వ్యక్తుల ఆధార్ కార్డు, పాన్ కార్డు లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలను పరిశీలించి, వారి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.అద్దెదారుల వివరాలను ముందుగానే స్థానిక పోలీస్ స్టేషన్‌కు అందించి, అవసరమైన పోలీసు ధ్రువీకరణ ప్రక్రియను పూర్తిచేసిన తర్వాతే గదులు కేటాయించాలని పేర్కొన్నారు. కేవలం పరిచయం ఉందనో, తక్కువ అద్దె వస్తుందనో వివరాలు తెలుసుకోకుండా ఎవరికి పడితే వారికి ఇళ్లు అద్దెకు ఇవ్వడం సరికాదన్నారు.

**నేరాల నియంత్రణలో ఇంటి యజమానులదీ కీలక పాత్ర.**

గుర్తింపు వివరాలు సేకరించకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోకుండా అద్దెకు ఇళ్లు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని డీఎస్పీ హెచ్చరించారు. అద్దెదారుల వివరాల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.గ్రామంలో లేదా మండల కేంద్రంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తించినా, వారి ప్రవర్తనపై అనుమానాలు కలిగినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమాజంలో నేరాలను అరికట్టడం, ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ నాగేంద్రాచారి సూచించారు. ముఖ్యంగా ఇంటి యజమానులు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరిస్తే నేరాల నియంత్రణకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో సిఐ ఓ వెంకటేష్  ఎస్సై రమేష్ లున్నారు,

# బాసర మూల నక్షత్రం వేడుకలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

**-జిల్లా ఎస్పీ జానకి షర్మిల**



**చరకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్, 15 :** నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో రేపు నిర్వహించనున్న మూల నక్షత్రం మహా అక్షరాభ్యాస కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో బాసరలోని ఎం.కె. కన్వెన్షన్ హాల్‌లో బందోబస్తు విధులకు హాజరైన సుమారు 200 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి విధుల నిర్వహణపై ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విధుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, గోదావరి నది స్నాన ఘట్టాల వద్ద భద్రత, నదీ ప్రవాహ ఉధృతిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పోలీసు సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.మూల నక్షత్రం మహా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని జిల్లా పోలీస్ శాఖ తెలిపింది. భక్తులు పోలీసులకు సహకరించి, సురక్షితంగా అమ్మవారిని దర్శించుకొని తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

### టోల్ ప్లాజా ప్రారంభోత్సవానికి..

# ప్రజాప్రతినిధులకు సమాచారం ఏది?

**-కొత్తగట్టు ఎన్ హెచ్ టోల్ ప్లాజా ప్రారంభం పై విస్మయం**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 15 :** శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారిపై టోల్ ప్లాజాను గురువారం నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రోడ్డు నిర్మాణ సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం కోసం అలాగే టోల్ ప్లాజా నిర్మాణం కొరకు కొత్తగట్టు,  గొల్లపల్లి గ్రామాల ప్రజలు, రైతులు భూములు, ఇండ్లు, స్థలాలను కోల్పోయారు. అయినప్పటికీ టోల్ ప్లాజా ప్రారంభోత్సవ సమాచారం తనకు ఇవ్వకపోవడంపై, ఆహ్వానించకపోవడంపై ప్రజాప్రతినిధులు విస్మయం వ్యక్తం చేశారు. ?టోల్ ప్లాజాతో తమ పిల్లలకు ఉపాధి వస్తుందని గ్రామ నిరుద్యోగ యువకులు, భూములు, ఇళ్లు కోల్పోయిన వారు ఆశపడ్డారు. కానీ టోల్ ప్లాజా నిర్వహణ సంస్థ ఇవేవీ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, ఇది భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడవాలంటే గ్రామస్తుల సహకారం అవసరమన్నారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంట మహీపాల్, కొత్తగట్టు సర్పంచ్ మాడ సుజాత రాజిరెడ్డి, గొల్లపల్లి  సర్పంచ్ మాదారపు సాగర్ రావు, కొత్తగట్టు మాజీ సర్పంచ్ మేకిరాల కిషన్ రావు, గొల్లపల్లి మాజీ దేవస్థాన ఛైర్మన్ సాగి మల్లా రావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉమ్మెంతల సంతోష్ రెడ్డి, మొకిరాల పురుషోత్తం రావు, తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# వేములవాడ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**-రూ.8 వేల లంచం తీసుకుంటూ తహసీల్దార్, భూభారతి ఆపరేటర్ పట్టివేత**





**చురకలు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడుల్లో వేములవాడ రూరల్ తహసీల్దార్ అబూబాకర్, భూభారతి ఆపరేటర్ సంకసాల అనిల్ పట్టుబడ్డారు. ఓ బాధితుడి భూ సంబంధిత పనిని పూర్తి చేసేందుకు లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్ని చర్యలు చేపట్టారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆపరేటర్ అనిల్ బాధితుడి నుంచి రూ.8 వేల లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం.

**దరఖాస్తును పెండింగ్‌లో పెట్టి లంచం డిమాండ్?**

ఏసీబీ డీఎస్పీ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడు తన భూ సంబంధిత పని నిమిత్తం గత సెప్టెంబర్‌లో స్లాట్ బుక్ చేసుకుని వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించారు. అయితే వివిధ కారణాలు చూపుతూ ఆయన దరఖాస్తును తిరస్కరించి, పనిని పెండింగ్‌లో పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆ పనిని పూర్తి చేయాలంటే రూ.10 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. అయితే తన వద్ద అంత మొత్తం లేదని, రూ.8 వేలు మాత్రమే సమకూర్చగలనని బాధితుడు చెప్పినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

**బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి ఏసీబీ.**

లంచం డిమాండ్ వ్యవహారంపై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన అధికారులు పక్కా వ్యూహంతో వలపన్నారు. ఇందులో భాగంగా తహసీల్దార్ అబూబాకర్ ఆదేశాల మేరకు భూభారతి ఆపరేటర్ సంకసాల అనిల్ బాధితుడి నుంచి రూ.8 వేల నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిపై మరోసారి చర్చ**

ప్రజలు తమ భూ సమస్యలు, ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాలను ఆశ్రయించినప్పుడు నిబంధనల ప్రకారం సేవలు అందించాల్సిన అధికారులు, సిబ్బంది లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనతో వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకున్న వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




**-వొడితల ప్రణవ్**
**-జమ్మికుంట మండలంలో రూ.8.17 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**
**-దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రణవ్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 15 :** కష్టకాలంలో పేదలకు అండగా నిలిచి, వారికి భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.గురువారం 'మన ఊరు-మన కాంగ్రెస్-మన ప్రణవ్'కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలంలోని మాచనపల్లి, జగ్గయ్యపల్లి, కోరపల్లి,విలాసాగర్, నగురం,వావిలాల,నాగంపేట, శాయంపేట,మడిపల్లి గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.8లక్షల విలువైన 17చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు.అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో తోడ్పాటునందిస్తాయని ప్రణవ్ తెలిపారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు, బీసీ,ఎస్సీ,మైనారిటీ,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరిపై దుర్గామాత కృపా కటాక్షాలు ఉండాలని,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వొడితల ప్రణవ్ తెలిపారు.జమ్మికుంట మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను ఆయన సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.

# సద్దుల బతుకమ్మకు రూ.25 లక్షలు కేటాయించాం

**-17 ప్రాంతాల్లో ఏర్పాట్లు**
**-మహిళలకు ఇబ్బందులు లేకుండా చర్యలు**
**-హుజురాబాద్ అభివృద్ధిపై చర్చకు సిద్ధం**
**-ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై వొడితల ప్రణవ్ విమర్శలు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 15 :** సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు సంతోషంగా, పండుగ వాతావరణంలో జరుపుకునేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది సద్దుల బతుకమ్మ వేడుకల కోసం ప్రభుత్వం రూ.25 లక్షలు కేటాయించిందని వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే అదనంగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 17 ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని, లైటింగ్, డయాస్, తాగునీటి సౌకర్యాలతోపాటు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**జమ్మికుంట పరిధిలో 28 చెక్కుల పంపిణీ**

జమ్మికుంట మండల, పట్టణ పరిధిలో అర్హులకు 28 చెక్కులను పంపిణీ చేసినట్లు ప్రణవ్ తెలిపారు. వీటి విలువ రూ.11 లక్షలని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు అందిస్తున్నామని, కళ్యాణలక్ష్మి పథకం ద్వారా కూడా లబ్ధిదారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు.

**మూడేళ్లలో 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రణవ్ తీవ్రంగా స్పందించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గానికి ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో హుజురాబాద్ నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. 18 వేల కొత్త రేషన్ కార్డులతోపాటు మరో 22 వేల కార్డులకు అదనపు చేర్పులు, తొలగింపులు చేపట్టినట్లు వివరించారు. దళితబంధు నిధుల పంపిణీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని, ఆ పథకాన్ని నిలిపివేయాలని కౌశిక్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

**అభివృద్ధి పనులకు రూ.15 కోట్లు**

జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాల అభివృద్ధి కోసం రూ.15 కోట్లు మంజూరు చేశామని, పనులు ప్రారంభమయ్యాయని ప్రణవ్ తెలిపారు. వైద్య సేవలను మెరుగుపరిచేందుకు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. 67 వేల మంది రైతులకు రైతుభరోసా అందించామని, రైతు రుణమాఫీ అమలు చేశామని పేర్కొన్నారు. ఎస్టీపీలు, ట్రామా సెంటర్, ఏటీసీ సెంటర్ మంజూరుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**కొడంగల్ అభివృద్ధిపై ప్రణవ్ ప్రస్తావన**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో కొడంగల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన సమయంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రణవ్ అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల, కోస్గి బస్ డిపో ఏర్పాటు, గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాల విస్తరణ, వెనుకబడిన ప్రాంతాలకు రహదారుల మంజూరు, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి సౌకర్యాల పెంపు వంటి పనులు చేపట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం కొడంగల్‌లో ఎడ్యుకేషన్ హబ్ అభివృద్ధి చెందుతోందని తెలిపారు.2009లో రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో 10 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారని, అప్పట్లో కేటీఆర్ ఎన్నికల్లో 157 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని ప్రణవ్ పేర్కొన్నారు. అధికారంలో లేని సమయంలోనూ రేవంత్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి క్రియాశీలకంగా పనిచేశారని అన్నారు.

**హుజురాబాద్ అభివృద్ధిపై చర్చకు సిద్ధం**

ఎమ్మెల్సీ విప్‌గా కొనసాగిన సమయంలో కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రణవ్ ప్రశ్నించారు. తాను ప్రస్తావించిన అభివృద్ధి పనుల్లో ఏవైనా తప్పులుంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.రేవంత్‌రెడ్డి ఫొటో లేకుండా సంక్షేమ పథకాల చెక్కులు పంపిణీ చేస్తున్నారంటూ కౌశిక్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా పెద్దపెద్ద మాటలు మాట్లాడటం సరికాదన్నారు. హుజురాబాద్ ప్రజలు కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యేగా చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందంటూ ప్రణవ్ విమర్శించారు.

# అమ్మవారిని దర్శించుకున్న నాయకులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** జగిత్యాల అర్బన్ మండలం గోపాల్ రావుపేట గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారిని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దావ తిరుపతి,మాజీ వైస్ ఎంపీపీ జీకే మహేష్,నాయకులు లైశెట్టి గంగన్న, రౌతు రాజి రెడ్డి,లైసెట్టి లక్ష్మణ్,భారతపు గంగన్న, లైశెట్టి శేఖర్, ప్రశాంత్ రావు,బండారి మధు, ధర్మయ్య, భవాని, భక్తులు తదితరులు పాల్గొన్నారు.